కథ

# పాడుకుందాం రా!

ప్రముఖ దర్శకుడు విజయేంద్రరావు, నిర్మాత చంద్రయ్యలు తనని వెంటనే 'ఫలానా స్టూడియో'కి వచ్చి కలవమన్నారని కబురందింది రాయుడికి.

'సిరికిం చెప్పడు..' పద్యాన్ని అక్షరాలా పాటించి పరుగెత్తిన విష్ణుమూర్తిలా, తన భార్య లక్ష్మికి కూడా చెప్పకుండా, వాళ్ళని కలవడానికి బయల్దేరాడు రాయుడు.

రాయుడి పూర్తి పేరు బూడిద పాపారాయుడు. అందరూ ముద్దుగా ఆ పేరుని కాస్త కుదించి బూపారాయుడు అంటారు. అలా పిలవటానికి ఒక కారణం కూడా వుంది.

బూపారాయుడు సినిమాల్లో పాటలు రాస్తాడు. కొన్ని మంచి పాటలు, మామూలు పాటలతో పాటు బూతుపాటలు చాలా గొప్పగా రాస్తాడు. ఎంత గొప్పగా రాస్తాడంటే, ఎన్నాళ్ళనించో తెలుగు సినిమారంగంలో ఆచారంగా వస్తున్న రెండర్థాల పాటలు మానేసి, చక్కగా ఒకే అర్థంతో ఎంతో విపులంగా రాస్తున్నాడు. సెన్సార పక్షంగా లేకపోయినా తథాస్తు దేవతలకి మహాలక్ష్మి నైవేద్యం పెట్టేసే నిర్మాత దర్శకులూ తన పక్షమే కనుక, బూపారాయుడు చేయిజారాడు. ఎంతగా చేయి జారాడంటే, సముద్రాల, మల్లాది, దేవులపల్లి, ఆరుద్ర, పింగళి, శ్రీశ్రీలాంటి ఎందరో మహానుభావులు ఒక స్థాయిలో నిలబెట్టిన తెలుగు సినిమా సాహిత్యాన్ని ఒక్క చేత్తో పాతాళలోకానికి పది మైళ్ళ అడుగున విజయవంతంగా పాతిపెట్టగలిగాడు. ఆ తర్వాత అతని చేతికి అడ్డే లేకుండా పోయింది. అందుకని బూపారాయుడు అంటే బూతుపాటల రాయుడు అని అంటారు. బూతు పాటలు రాయడు కనుక రాయుడు. ఎందుకంటే ఆయన అలాటివి రాస్తాడని ఇప్పుడే చెప్పుకున్నాం కదా!

రాయుడు 'ఫలానా స్టూడియో'కి వెళ్ళేసరికి, దర్శకుడు ఇంద్రుడూ (విజయేంద్రరావుని ఆయన వంధిమాగధులు ఇంద్రుడనే పిలుస్తారు) నిర్మాత చంద్రుడూ అక్కడే కూర్చుని తాము తీయబోయే కొత్త సినిమా కథని చర్చిస్తున్నారు.

రాయుడ్ని చూసి, ''రావయ్యా! రా!'' అన్నాడు ఇంద్రుడు.

రాయుడు కూర్చున్నాక 'మా కొత్త సినిమాకి పాటలేకాక మాటలు కూడా రాయటానికి మిమ్మల్ని పిలిపించాం'' చంద్రుడు అన్నాడు.

రాయుడు చిరునవ్వు నవ్వి, ''అంతా మీ అభిమానం. మీరు ఏం రాయమంటే అది రాయటానికి నేను సిద్ధం'' అన్నాడు.

''ఆ విషయం నాకు తెలుసు. అందుకే మిమ్మల్ని పిలిపించింది'' అన్నాడు ఇంద్రుడు.

''ఒక పెగ్గు శంకరాభరణం తాగుతారా?'' అడిగాడు నిర్మాత చంద్రుడు.

రాయుడు నవ్వి ''అలాగే కానీయండి!'' అన్నాడు.

ఆఫీసుబాయ్ పక్కనేవున్న షీవాస్ రీగల్ విస్కీని ఒక గ్లాసులో పోసి అందించాడు.

దర్శకుడు ఇంద్రుడు అన్నాడు ''ప్రేమించుకుందాం రా అనే సినిమా విజయవంతమయినాక, అలాటి పేర్లతో మరికొన్ని సినిమాలు వచ్చాయి. కలిసుందాం రా, విడిపోదాం రా, డాన్స్ చేద్దాం రా, కొట్టుకుందాం రా, గిల్లుకుందాం రా, చంపుకుందాం రా, ఆడుకుందాం రా, ఏం చేద్దాం రా లాటివి. వాటిలో కొన్ని హిట్టయ్యాయి. కొన్ని తుస్సుమన్నాయనుకోండి. మనం కూడా అలాటి పేరుతోనే సినిమా తీస్తే ఎలా వుంటుంది అని ఒక ఐడియా వచ్చింది.''

''ఆహా! ఏం ఐడియా సార్! బహుగొప్ప మహా గ్రేట్ ఐడియా!'' అన్నాడు రాయుడు ధర్మవరపు సుబ్రమణ్యంలా చేతులు జోడించి.

''చక్కటి సంగీత సాహిత్యాలతో పాడుకుందాం రా అనే పేరుతో ఒక సినిమా తీద్దాం అనే ఆలోచన వచ్చింది'' అన్నాడు చంద్రుడు.

''చక్కటి ఊహ. చక్కటి పేరు. అలాగే. శుభం'' అన్నాడు రాయుడు మళ్ళీ ధ.సు. లాగా కళ్ళు పెద్దవి చేసి.

''సినిమాకి మాటలు రాయటం కోసం కథ తర్వాత చెబుతాలెండి. ముందు పాటల గురించి మాట్లాడుకుందాం'' అని ఒక్క నిముషం ఆగి, చతురస్రంలా పెట్టిన చేతివేళ్ళ మధ్యనుంచి చూస్తూ అన్నాడు ఇంద్రుడు ''సినిమా స్కోప్‌లో తెరనిండా బొడ్డు. అంటే హీరోయిన్ బొడ్డు అన్నమాట. బొడ్డు మీద చెమ[illegible] మెరుపులు. రోడ్డు మీద పరుగెడుతుంటే ఎత్తులూ, పల్లాలూ..''

తననే కళ్ళప్పగించి చూస్తున్న ఆఫీస్‌బాయ్ సుందర ముఖారవిందం ఒకసారి చూసి మళ్ళీ తనే అన్నాడు. ''ఎందుకు అలా చూస్తావ్? ఎత్తులూ పల్లాలూ మునిసిపాలిటీ వారి రోడ్ల మీద కాదు. హీరోయిన్ ఒంటి మీద. అవి చూపిస్తామన్నమాట. అలిసిపోయిన హీరోయిన్ కింద పడిపోయింది. మళ్ళీ ఆమె బొడ్డుకి క్లోజప్. బొడ్డుమీద ఈసారి ఒక గులాబిపువ్వు. అప్పుడు రావాలి మన మొదటి పాట... చక్కటి బూతు పాట.''

''బూతు పాట అంటే నేను ఒప్పుకోను. అది శృంగారపు పాట..'' అడ్డు వచ్చాడు నిర్మాత చంద్రుడు.

రాయుడు పెద్దగా నవ్వి ''రెండూ ఒకటేనండీ. జయదేవుడో, శ్రీనాథుడో వ్రాస్తే అది శృంగారం. నాలాటి రాయుడు రాస్తే అది బూతు..ఏదయితేనేం..రాద్దాం'' అన్నాడు.

''సినిమా పేరు పాడుకుందాం రా అని చెప్పాముగా... అందుకని పాటలు అదరగొట్టాలి..''

''మీరంత ఇదిగా చెప్పాలా. నీ సిగ్గు ఎగ్గులెంత వరకూ నీ చీరె జారు వరకూ..అబ్బ దెబ్బ..నీ చెమటే మంచి గంధం..కోకెత్తుకెళ్ళింది కొండగాలి..లాటి పాటలన్నీ నా పాట ముందు బలాదూర్ అవాల్సిందే!'' అన్నాడు రాయుడు ఉత్సాహంగా.

''అయితే ఇంకేం! శుభం. పాడుకుందాం రా సినిమాలో మొత్తం ఎనిమిది పాటలున్నాయి. మొదటి పాట హీరోయిన్ ప్రకృతిని చూసి పరవశించి పాడే పాట. ఆవిడతోపాటూ మొత్తం ముప్పైమంది ఎక్స్‌ట్రాస్ కూడా పరవశిస్తారనుకోండి..''

''అంటే కోరస్‌లో పరవశిస్తారన్నమాట.''

''అవును. చక్కటి పల్లవి కావాలా పాటకి. ప్రకృతిమాతని... '' అంటున్న చంద్రుడి మాటలకు అడ్డం వస్తూ అన్నాడు దర్శకుడు ఇంద్రుడు.

''ప్రకృతి మాతేమిటి నిర్మాతగారూ! ఎంత సినిమావాళ్ళమైనా మాత మీద బూతులు రాయటం కష్టం. భావ్యం కాదు. ప్రకృతి కన్య అనకూడదూ..''

రాయుడు నవ్వాడు. '' క్కడ మనం అను కునేది కాదు ముఖ్యం. అదరగొట్టేసే ఆ పాటలు. మీ మనసులోని ఆవేదన నాకర్థమ యిందిలెండి. మిగతా పాట సందర్భాలేమిటో చెప్పండి..'' అడిగాడు రా డు.

ఇంద్రుడు అన్నీ వివ గా చెబుతుంటే, రాయుడు తన పుస్తకంలో సుకున్నాడు.

అతను రాసుకున్నాక చ ద్రుడు అడిగాడు.



''ఈమధ్య మీ పాటల్లో మజ్జిగ కొంచెం పల్చబడ్డట్టు అనిపిస్తున్నది. మా మేనల్లుడొకడున్నాడు. వాడి నోట్లోంచి పొరపాటున కూడా ఒక్క మంచి మాట బయటకు రాదు. వాడు రోజూ ఇంటికి రాగానే మా మామయ్య వాడి నోరు డెటాల్‌తో కడిగికానీ ఇంట్లోకి రానియ్యడు. వాడి నోరు ఒక అశుద్ధ శబ్ద రత్నాకరం. వాడిని ఒకసారి మీ ఇంటికి పంపించమంటారా?''

రాయుడు నవ్వి ''అఖ్ఖర్లేదు లెండి. ఆమాత్రం నాకూ..'' తరువాత ఏమనాలో అర్థంకాక నాలిక కొరుక్కుని, కించిత్తు మొహమాట పడి, ఇంకోసారి నవ్వి, ''అయినా పాటలు పూర్త య్యాక మీరే చూస్తారుగా!'' అన్నాడు.

చెప్పినట్లుగానే రెండ్రోజుల్లో ఎనిమిది పా లూ రాసి తీసుకొచ్చాడు రాయుడు. వా కిల్లో తెలుగు సినిమా సాహిత్యంలో ఏనాడూ కనీవినీ ఎరుగని పదాలు గుప్పించాడు. ఆ పా ల్లోని సాహిత్యానికి చాలా సంతోషించి, వాటి ఊపులూ నిట్టూర్పులూ కావలసిన దానిక కొంచెం ఎక్కువగానే దట్టించి రికార్డు చేయి చాడు దర్శకుడు ఇంద్రుడు. సంసారపక్షం పాటలు పాడే తెలుగు గాయకులు ఆ పాటల్లో మాటలు వాళ్ళ నోటితో అనలేకపోవటం తెలుగు సరిగ్గా రాని హిందీ ఆవిడచేతా, తెలు అసలేమాత్రం రాని మలయాళీ ఆయనచే పాడించాడు నిర్మాత చంద్రుడు. అ మాటలు కూడా. సినిమా తీయటం అయి యాక, ఆ మాటలు రికార్డు చేసిన మైక్ అరవాయన, తన మైకులన్నీ అమ్మేసుకుని మ రైలో మల్లెపూల వ్యాపారం పెట్టుకుందాం వెళ్ళి, అది కుదరక నల్లమలై అడవుల్లో అయి క్షేమంగా వుండొచ్చని వీరప్పన్ దగ్గర శిష్యుడి చేరాడు.

సినిమా తీయటం పూర్తవగానే, సెన్సా క్షంగా ఆ పాటలు మాటలు విని, మూతి వేళ్ళేసుకున్న సెన్సారాఫీసరుల వేళ్ళకు రాలు తొడిగేసి, వాళ్ళ మూతులు మూ కడిగేసి, గప్‌చిప్‌గా ఆ సినిమాని విడుద శారు ఇంద్రుడూ, చంద్రుడూ.

''తెలుగు సినిమాల్లో అన్నీ బూ బాబూ. హిందీ సినిమాలే నయం..''

**సత్యం మందపాటి**

ఇంటికి వెడుతూ, చేప్ రికార్డ్ ప్లే చోళీకే పీఛే క్యాహై అనే అర్థంకాని పాట వి టూ అన్నాడు సన్యాసిరావ్, కొండల్రావ్‌తో.

''ప్రేక్షకులంటే వట్టి వెధవ లనుకుంటు న్నారు బూతు సినిమాలు తీసే ఈ సంస్కారం లేని వెధవమ్మొప్పావు వెధవ ఇ'' కోపంగా అన్నాడు గోపాలం, తన కష్టార్జితం ఇరవై రూపా యలు అలాంటి సం.వె.వె.ల జే ల్లోకి వెళ్ళినం దుకు ఒట్టి బాధ కాదు, ఒత్తి బాధ అనుభ విస్తూ.

నేల క్లాసులో కూర్చున్న పిచ్చమ్మ అంటు న్నది పక్కనే వున్న అప్పలమ్మతో, ''ఏటే అప్ప లమ్మా ఆ అసుద్ధం మాటలు. మనుసులు నోటితో అనేయేనా అసలు..'' న్నది.

పిచ్చమ్మ మాటలు అర్థంకా అమాయకపు అప్పలమ్మ అన్నది ''అదేటే! నోటితోనే కందా ఎసుమంటి మాటలైనా అనేది''

పైకలా అన్నది కాని మన లో మాత్రం ఏదో ఆలోచన వచ్చి మళ్ళీ వెంటనే అన్నది. ''ఏవో! మన జాలరి పేటలో అసుమంటి మాటలు మాట్టాడితే, మా అయ్య ఆళ్ళ డిప్ప కాయ మీన జెల్లకొట్టేసివోడు.. అన్నది అప్ప లమ్మ.

ఆ సినిమా తీయటానికి నాలుగు నెలలు పట్టినా, అది ఆడింది నాలుగు రోజులే!

★★★

అమెరికాలోని 'తందాన' అనే మూడో తెలుగు అసోసియేషన్ వాళ్ళు, రెండేళ్ళకొకసారి జరిపే సాంస్కృతిక తిరునాళ్ళకి ఎందరో మహా నుభావులతోపాటు రాయుడుగారిని కూడా పిలి చారు.

''ఆయన సాహిత్య సదస్సులో పాల్గొనటా నికి వీల్లేదు. సదస్సుకే అవమానం'' అన్నాడు సాహిత్య సదస్సు నిర్వాహకుడు సాంబమూర్తి.

''ఆయన చిన్నప్పుడు చాలా మంచి కవి తలు, పాటలూ వ్రాశాడు తెలుసా?'' అన్నాడు కాన్ఫరెన్స్ కన్వీనర్ కామరాజు.

''అది చిన్నప్పుడు. ఇప్పుడు కాదు. ఆయన్ని తీసుకువచ్చి, మన సదస్సుని దుర్గంధభూయిష్టం చేయటం నాకిష్టంలేదు'' అన్నాడు సాంబమూర్తి.

''మిమ్మల్ని సాహిత్య సదస్సుకి కన్వీనర్ చేయకముందే, ఇండియా వెళ్ళిన మన తందాన అసోసియేషన్ ప్రెసిడెంట్‌గారు ఆయన్ని స్వయంగా ఆహ్వానించారు. అంతేకాదు ఆయన అంగీకరించటం, మనం టిక్కెట్టు కొని పంపించటం అన్నీ అయిపో యాయి. తప్పదు'' అని చప్రక బుర్రుగా చెప్పాడు కామరాజు.

ఇక చేసేదేమీలేక ఒప్పుకున్నాడు సాంబ మూర్తి.

ఆ మహాసభలకు రాయుడితోపాటు దర్శ కుడు ఇంద్రుడూ, నిర్మాత చంద్రుడూ రాలేదు. 'పాడుకుందాం రా' సినిమాతో బాక్సా ఫీసు దగ్గర బాక్సులూ పీచూ తప్ప ఏమీ మిగల కపోయే సరికి, పాడు సినిమారంగం వదిలేసి, చేతులెత్తేసి, ఇంద్రుడు తారాపురంలోనూ, చంద్రుడు రంభాపురంలోను సెటిలయిపో యారు మరి!

ఆ సభల్లో సాహిత్య సదస్సులో అష్టావ ధానం పుస్తకావిష్కరణలూ, రచయితల గోష్ఠులూ జరిగాయి. రాయుడు మూడు నిమి షాలు తెలుగు సాహిత్యం గురించి మాట్లాడాడు. తర్వాత రాయుడు తను రాసిన కొన్ని కవితలు వినిపిస్తానన్నాడు.

ప్రేక్షకులలోనించి గృహలక్ష్మి అనే ఒక తెలు గింటి ఆడబడుచు లేచి, పమిట నిండుగా కప్పు కుని ' రాయుడుగారూ! ఇక్కడ చాలామంది సంసారాలు చేసుకునే ఆడవాళ్ళూ, అభం శుభం ఎరుగని చిన్న పిల్లలూ వున్నారు. మీరేమీ అను కోకండి. మీ కవితల బదులు ఇంకేదన్నా చెబితే బాగుంటుంది కదూ'' అన్నది కొంచెం మొహ మాటపడుతున్నా, లోక కల్యాణార్థం అంటు న్నాను అనే అర్థం వచ్చేటట్టుగా.

''ఏదు. ఆయన మంచి కవితలే వినిపి స్తారు. '' అన్నాడు సాంబమూర్తి, సాహిత్య సదస్సు నిర్వాహకుడి హోదాలో.

''ఏదు. లేదు. ఆ కవితల బదులు కాసేపు అందరం ఈనాటి తెలుగు సినిమా సాహిత్యం గురించి మాట్లాడుకుంటేనో..'' అన్నది వర్ధ మాన రచయిత్రి వరలక్ష్మి.

''అవును. అదే బాగుంటుంది. మర్యాదగా వుంటుంది!'' అన్నాడు పాటలు పాడే పాండు రంగం.

అక్కడ వున్న అందరూ వాళ్ళు చెప్పిందే సమర్థించారు.

రాయుడు ఒక్క క్షణం ఆలోచించి ''అలాగే... ఈసారికి అలాగే కానిద్దాం'' అన్నాడు.

పాటలు పాడే పాండురంగం అడిగాడు. ''గురువుగారూ! తెలుగు సినిమాల్లో బూతుపా టలు రాయకుండా వుంటే, పాటల రచయితలు బ్రతకలేరా?'' అని.

రాయుడు ఈసారి రెండు క్షణాలు ఆలో చించి అన్నాడు. ''ఆనాటి సముద్రాల నుంచీ మొన్నటి ఆరుద్ర దాకా కొన్ని పరిధులు దాట కుండా సభ్యంగా వ్రాశారు. వాళ్ళింతా రచయిత లుగా కోటీశ్వరులు కాకపోయినా, సాధ్యమైనంత సుఖంగా బ్రతకగలిగారు. కానీ ఈరోజుల్లో అలా జరగటం కష్టం. నిర్మాతలు ఎన్నో కోట్లు ఖర్చు పెట్టి సినిమాలు తీస్తారు కనుక, ఆ నిర్మాతా దర్శకులు చెప్పినట్టూ రాయాల్సిందే.''

''మరి ఆరోజుల్లో కూడా బోలెడు డబ్బులు పెట్టే సినిమాలు తీశారు కదా! మరి బూతుపా టలు లేకుండా వాళ్ళెలా డబ్బు చేసుకున్నారు?'' అడిగింది వర్ధమాన రచయిత్రి వరలక్ష్మి.

రాయుడు మందహాసం చేశాడు. ''ప్రేక్ష కుల టేస్టూ... విలువలూ మారలేదు మరి..'' అన్నాడు.

''మరి ఈరోజుల్లో కూడా బూతుపాటలు లేకుండా తీస్తున్న సినిమాలు ఆడుతున్నాయి కదా. ఆ సినిమా పాటలు బాగా హిట్టవుతు న్నాయి కూడాను. ఆ సినిమాల్లో పాటలు రాసే వాళ్ళు మరి చేయి జారలేదు కదా..'' అన్నది తెలుగింటి ఆడబడుచు గృహలక్ష్మి.

''చేయి జారటమేమిటి?'' అడిగాడు రాయుడు.


నవ్వాడు పాండురంగం. ''అదే కాలు జారి వ్యభిచారంలోకి దిగినట్టే..చేయిజారి బూతుపా టల్లోకి దిగజారిపోవటం..'' అన్నాడు.

''అదెలాగవుతుంది. బూతు అన్నది ఆ రోజూ వుంది. ఈరోజూ వుంది. ఇక్కడా వుంది. మిగతా దేశాల్లోనూ వుంది.''

''అవును. వ్యభిచారం కూడా ఆరోజూ వుంది. ఈరోజూ వుంది. ఇక్కడా వుంది. మిగతా దేశాల్లోనూ వుంది. కానీ..'' ఆ వాక్యం పూర్తిచే యకుండా ఆపాడు పాండురంగం.

''అయితే..'' అడిగాడు రాయుడు, ముందు సీట్లో అమ్మ ఒళ్ళో పడుకుని అమాయకంగా నిద్రపోతున్న పసిపిల్లవాడ్ని చూస్తూ.

''మీరు చెప్పదలుచుకున్నది నాకు ర్థమయింది. ఇలాటి విదేశాల్లో



కేవలం అలాటివి కావాలనుకుం వాళ్ళకోసమని నీలం సినిమాలు, బూతు పా టలూ వున్నాయి. అవి అందరికీ, ముఖ్యంగా పి లకి అందుబా టులో వుండవు. అదీ చట్టరీ త్యా నేరం. కానీ మీరు కుటుంబ సమేతంగా ళ్ళే సినిమాల్లో బొడ్డుసుందరి బొడ్డునీ, చెప్ ్పలనీ సినిమా స్కో-ఫుల్‌లో చూపిస్తున్నారు అసభ్యమైన పాటలూ, అశుద్ధమైన డైలాగు తో సినిమాలని ముక్కు మూసుకునేలా తీస్తు న్నారు'' అన్నాడు సాంబమూర్తి, తన సాహిత్య ి దస్సు నిర్వాహ కుడి హోదా కాసేపు పక్కన పె ట్టి.

''వ్యభిచారం వున్నంత మ ాత్రాన, వ్యభిచా రంలోకి దిగవలసిన అవసరం దు. వేరే చాలా రకాలుగా బతకవచ్చు. అల ే రచయితగా వుండాలంటే బూతు పాటలే రాయక్కర్లేదు. కనుక మీరు చెప్పిన కారణం స ియింది కాదు. వేరే కారణం వుందని నా నమ కం. అదేమిటో తెలుసుకోవాలని వుంది.'' అన్న ది వరలక్ష్మి.

రాయుడు నవ్వాడు. '' జం చెప్పనుం టారా... గుర్రాన్ని చెరువు ద ాకి బలవంతాన తీసుకు వెళ్ళచ్చు కానీ, దాని ష్టం లేనప్పుడు నీళ్ళు తాగించటం కష్టం అని ఇంగ్లీషులో ఒక సామెత వుంది. నాకు ఆ లాటి పాటలు రాయటం ఇష్టం కనుక రాస్తున ను'' అన్నాడు.

రెండో వరసలో కూర్చున్న ఒకాయన చేయి పైకెత్తి ''నేను సైకాలజి ప్రొఫె ర్ శంకర్రావ్‌ని. ఈ విషయంలో ఒకమాట అ ుగుదామనుకుం టున్నాను. మీకు అలాటివి ాయటం ఇష్టం కనుక అవి రాస్తున్నారని అం ్నారు. అంటే మీలో నిద్రాణమై వున్న ఏవో క రికలు తీర్చుకో వటానికి ఇదొక మార్గంగా ె ంచుకున్నారా?'' అని అడిగాడు.

''అలాటి స్వంత విషయ ల్లోకి వెళ్ళటం సభ్యత కాదు'' అన్నాడు కామ ాజు.

''ప్రజానీకం కోసం సిని మాల్లో పాటలు రాయటానికీ దీనికి సంబంధ వుంది కనుక, ఇది స్వంత విషయం అవదు. పబ్లిక్ ఇన్‌ఫర్మే షనే'' అన్నాడు పాండురంగం.

రాయుడు మళ్ళీ నవ్వా ిడు. ''అవును. మీరు చెప్పింది క్ష రాలా నిజం. అప్పుడప్పు గా నాకు అనిపిస్తుంది. ఇలాటి శ్లీ లపు పాటలు రాసి సామాన్య ్ర క్ష కుల అభిరుచులను మార ్చు న్నానా అని. మేబి అయా ు రాంగ్. తెలుగు సినిమా ల్లో బూతుపాటలు కావాలని ీరీ మరీ అడిగి రాయించు నే నిర్మాత, దర్శకులు కొద్దిమ దే వున్నారు. కానీ దురదృష్టవే ుం టంటే, ఈరోజుల్లో వాళ్ళే ఎక్కువ సినిమాలు తీస్తున్నారు. జనం కూడా ఈలలు వేసి ఆ సిని మాలు చూసి ఆనందిస్తున్నారు. ఈనాటి సినిమా కథల్లో కొత్తదనం కానీ సహజత్వం కానీ లేకపోటం వల్లా, చాలామంది హీరో హీరోయి న్లలో నటనాశక్తి లేకపోవటం వల్లా, వాటి బదులు చౌకబారు గ్రూప్‌డాన్సులూ, అశ్లీలపు పాటలూ పెట్టి డబ్బులు చేసుకుందామనుకుం టున్నారు. ప్రతి పది సినిమాల్లోనూ అలాటివి మూడు విజయవంతమయితే చాలు, నిర్మాత లందరూ అదే దారిన పోతున్నారు..'' అన్నాడు.

''ఇలాటి వారు దర్శకుడు ఇంద్రుడు, నిర్మాత చంద్రుడులాటి వారికి చెప్పవచ్చు కదా. ఆరోజుల్లో కృష్ణశాస్త్రిగారు కానీ మల్లాదిగారు కానీ తమకు ఇష్టంలేనివి వ్రాయలేదని వింటున్నాం కదా..''

రాయుడు నవ్వుతూనే అన్నాడు. ''వాళ్ళకి చెప్పాల్సింది నేను కాదు. మీరు. ప్రేక్షకులు. పాడుకుందాం రా సినిమాలాగానే అలాటి బూతు సినిమాలన్నిటినీ ప్రజానీకం తిప్పికొ డితే, కోట్లు ఖర్చుపెట్టి సినిమా తీసే నిర్మాతా, దర్శకుడూ మళ్ళీ అలాటి సినిమాల జోలికి పోరు. ఇందాక చెప్పానే, పది సినిమాల్లో మూడు సినిమాలు డబ్బులు చేసుకున్నా నిర్మా తలు ఇలాటి సినిమాలకే ఎగబడతారని. ఆ మూడు సినిమాలని కూడా మీరు వెనక్కి పంపిస్తే, నిర్మాతలకి ధైర్యం చాలదు. కానీ మన ప్రజలకూ అవి కావాలి. ఈ కాపిటలిస్టు అమెరి కాలో వుండే మీకు తెలుసు. వ్యాపారం చేసుకునే వాళ్ళు కష్టమర్లకు ఏం కావాలంటే అది ఇవ్వా లని. అలాటి అశ్లీలపు సినిమాలను తీసేది మేమ యితే, ప్రజల ముందుకు తీసుకు వచ్చేది లంచాలు తినే గవర్నమెంటు ఉద్యోగులు. సెన్సారు బోర్డు మెంబర్లు. మీరు పెట్టే గడ్డి సగం చాలు మాకు. మిగతా సగం వాళ్ళకి పెట్టండి..''

''మీరు చెప్పింది సంఘపరంగా నిజమే. వ్యక్తి పరంగా కాదు. సంస్కృతినీ, సంఘాన్నీ భ్రష్టు హీన పరిచే అలాటి విషయంలో వ్యక్తిగతంగా మీ బాధ్యత ఏమయింది? ఎవరో వ్యభిచారం చేస్తు న్నారని, మీరూ చేయాలా?'' అని అడిగాడు పాండురంగం.

రాయుడు మాట్లాడలేదు.

''ఈ వాదనలని ఇంతటితో ఆపేయటం మంచిదని నాకనిపిస్తున్నది. రాయుడుగారితో మాట్లాడేవారు ఆయన్ని ఈ సభానంతరం కలిసి మాట్లాడితే బాగుంటుందని మా అభి ప్రాయం. ఈరోజు ఈ సభకు వచ్చిన మీకంద రికీ 'తందాన' అసోసియేషన్ తరఫున మా హృదయపూర్వక... '' ఆరోజు సభ అలా జరి గింది.

★★★

అమెరికా పర్యటన పూర్తిచేసుకుని తిరిగి వచ్చాడు రాయుడు. భార్యతోనూ, కూతురి తోనూ కాసేపు గడిపి, ఆరోజు మధ్యాహ్నం భోజనానంతరం పడుకుని సుఖంగా నిద్రపో యాడు.

సాయంత్రం మంచి నిద్రలో వున్న రాయు డికి హఠాత్తుగా మెళుకువ వచ్చింది. నిద్రమ త్తులో మగతగా వుంటే నెమ్మదిగా లేచి కూర్చు న్నాడు. మేడ మీద నించి చూస్తే, క్రింద ప్రహరీ గోడ దగ్గర పక్కింటావిడతో మాట్లాడుతున్న తన భార్య కనపడింది. పక్కగదిలో, పదేళ్ళ కూతురు సుశీల తను కొత్తగా కొనుక్కొచ్చిన సి.డి. ప్లేయర్‌లో, పాటలు చెవులకి ఇయర్‌ఫోన్స్ తగిలించుకుని మరీ వింటున్నది. కొంపదీసి సుశీల వినేది ఈమధ్య తను రాసిన పాటలు కాదు కదా. చిన్నపిల్ల. అలాటి పాటలు వింటే ఆ పిల్ల భవిష్యత్తేమవుతుంది. లేదు. 'పాడుకుందాం రా' లాటి సినిమాల్లో తను రాసిన పాటల సీడీలు ఎవరికీ కనపడకుండా పుస్తకాల మధ్య దాచి పెట్టాడుగా. మరి అది సుశీలకు ఎలా కంటబడుతుంది.

తన వేపే వస్తున్న సుశీలను చూసి ప్రేమగా నవ్వాడు రాయుడు. ఆ పిల్ల వచ్చి తండ్రి పక్కనే కూర్చున్నది.

ఒక్క నిమిషం ఆగి, ''ఈ పాటలు నువ్వు రాసినవేనా నాన్నా..'' అన్నది కన్నతండ్రి కళ్ళల్లోకి చూస్తూ.

రాయుడు గాబరా పడి, గబుక్కున ఆ పిల్ల చేతిలోనించి ఇయర్ ఫోన్స్ తీసు కుని, తన చెవుల్లో పెట్టుకున్నాడు.

ఆ పాట విన్న రాయుడికి ఒక్కసారి రిగా మెగావాట్ల షాక్ కొట్టినట్లు అయి, నోట మాట రాలేదు.

